



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 27-8-2025



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వెంటనే

# ఎరువులు అందించాలి


-ఆరు గ్యారెంటీలు అమలులో అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం

-ఎప్పటికైనా తెలంగాణ కు కేసీఆర్ యే శ్రీరామ రక్షా

-జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల, ఆగష్టు 26, (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లాలో యూరియా కొరత పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్ చౌరస్తా లో ధర్నా చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు రైతుల పట్ల ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నాయని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆరోపించారు.తెలంగాణ లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కోతల ప్రభుత్వం తప్ప, చేతల ప్రభుత్వం కాదన్నారు. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరత్తనట్లు వ్యవహారిస్తుందని ఆరోపించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు.


మిగతా 9లో...


## దేశానికే ఆదర్శంగా తెలంగాణ

# రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ

ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు

హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 26( ప్రజాజ్యోతి)** దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు.


మిగతా 4లో...




# రోడ్డెక్కిన రైతన్న


10 లో..


యూరియా కోసం రైతుల ధర్నా

మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

పరిపాలన చేతగాకనే రాష్ట్రంలో యూరియా కొరత

జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు

**తంగళ్ళపల్లి ఆగస్టు 26 :(ప్రజా జ్యోతి):**రోజులు గడుస్తున్న రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. సరిపడినంత స్టాక్ రాకా రైతులు రోజు ఏదో ఒక చోట నిరసన చేస్తున్న ఘటనలు చూస్తూ ఉన్నాం. మంగళవారం తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోనీ సిరిసిల్ల సిద్దిపేట ప్రాధాన రహదారిపై ధర్నా నిర్వహించారు

# కరీంనగర్‌లో దళిత సంఘాల ఆగ్రహం

## జడల అంజయ్య క్షమాపణ చెప్పాలంటూ హెచ్చరిక



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 26, (ప్రజాజ్యోతి)**
బాంగ్లాదేశ్ నుండి చొరబడుతున్న రోహింగ్యా సమస్యపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన జడల అంజయ్యపై కరీంనగర్ దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మంగళవారం కరీంనగర్ దళిత సంఘం కార్యాలయంలో సమావేశమైన నాయకులు మీడియాతో మాట్లాడుతూ, అంజయ్య తన ఫేస్‌బుక్‌లో "రోహింగ్యాలను గో బ్యాక్ అనండిరా సంకరజాతి వెధవల్లారా" అని పోస్టు చేయడం దళిత జాతిని అవమానపరిచే చర్య అని మండిపడ్డారు.సీనియర్ నాయకులు గసికంటి కుమార్, గండి గణేష్, కామారాపు అనిల్, శ్యామ్ మాట్లాడుతూ."రోహింగ్యాలను అడ్డుకోవడం, వారిని వెనక్కి పంపించడం ప్రభుత్వ బాధ్యత. దళితులను లక్ష్యంగా చేసుకొని అనవసరంగా సంకరజాతి వెధవలు అంటూ తిడటం అసహ్యం. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం ముందు బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేని పక్షంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతాం" అని హెచ్చరించారు.ఇటీవల హైదరాబాద్ ముండా బజార్‌లో మార్వాడీలు దళితులను కొట్టి తక్కువ కులం వారని అవమానించడం, తెలంగాణ వ్యాపారాలను రాజస్థాన్, గుజరాత్ మార్వాడీలు కైవసం చేసుకోవడం, దళితులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం వలన సంఘం ఇప్పటికే ఆగ్రహంతో ఉందని నేతలు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో జడల అంజయ్య చేసిన వ్యాఖ్యలు మరింత ఉద్రిక్తతను పెంచాయని విమర్శించారు."దళితుల గౌరవాన్ని కించపరిచే యత్నాలు భరించబోవం. ఖబర్దార్,వెంటనే క్షమాపణ చెప్పాలి" అని దళిత సంఘాలు స్పష్టం చేశాయి.ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగర సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా - కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేక కృషి**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 26, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధికి కంకణం కట్టుకున్నానని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు.నేనున్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం అహ్మద్ పురా, హుస్సేన్ పుర, విజయపురి కాలనీ, సిటిజన్ కాలనీ, రాజీవ్ చౌమాన్ తదితరుల ప్రాంతాల్లో రాజేందర్ రావు పర్యటించారు, ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులు స్థానిక ప్రజలను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను రాజేందర్ రావు దృష్టికి తీసుకొచ్చారు. కరీంనగర్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డిని కలిసి కరీంనగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరానని తెలిపారు. రాష్ట్రంలోనే కరీంనగర్ ను అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చెప్పారని అందుకోసం



నిధులు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దశలవారీగా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నామని రాజేందర్రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, కష్టసుఖాల్లో తోడునీడగా ఆత్మీయుడిగా మెదులుతానని పేర్కొన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చు అని వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్‌లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ - అగ్రహారం అంజన్న ఆలయం వద్ద పనుల పరిశీలన**



**వేములవాడ, ఆగస్టు - 26 (ప్రజా జ్యోతి)**
అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు అక్టోబర్ లోగా పూర్తి చేయాలని మంగళవారం అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు.వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ ఇటీవల మొదలు పెట్టగా, కలెక్టర్ మంగళవారం పరిశీలించారుఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ. ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. పంచాయతీ రాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు హాజరు అయ్యారు

## యూరియా కోసం క్యూ లైన్ లో రైతుల చెప్పులు



**ఇల్లందకుంట,ఆగస్టు26 ( ప్రజాజ్యోతి ):**
యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. ఇల్లందకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కి 450 యూరియా బస్తాలు వచ్చాయి. విషయం తెలుసుకున్న 18 గ్రామాల రైతులు తెల్లవారుజామున 4గంటల నుండి దాదాపు 600 మంది చెప్పులను క్యూ లైన్ లో పెట్టారు.. రైతుల మధ్య గొడవలు తలెత్తకుండా ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో రైతులకు టోకెన్లు పంపిణీ చేసి ఒక రైతుకు ఒక యూరియా బస్తా అని అందించి సామరస్యంగా పంపిణీ చేశారు. సొసైటీ కార్యదర్శి ఆదిత్య మాట్లాడుతూ... రైతులకి యూరియా కొరత లేదని సరిపడా స్టాక్ ఎప్పటికప్పుడు వస్తుందని తెలిపారు. ఇల్లందకుంట మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని రైతు సోదరులు అవసరాన్ని మించి యూరియాను పంట పొలాలకు అధిక మోతాదులో వేయకూడదని అన్నారు. దీంతో భవిష్యత్తులో క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు.. మార్కెట్లో దొరికే ఇతర రకాలైన ఎరువులు వాడాలని యూరియాను మోతాదు లో తగ్గించాలని సూచించారు.. రాబోయే రోజులలో యూరియా కొరత ఉండదని రైతులు తెలిపారు.

## వ్యవసాయ రంగ శిక్షణ సర్టిఫికేట్ల ప్రదానం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**
వ్యవసాయ రంగంపై అవగాహన కల్పించేందుకు ఒక సంవత్సర కాలంగా నిర్వహించిన %ణాూజుూ×% శిక్షణ తరగతులను విజయవంతంగా పూర్తి చేసిన ఫర్టిలైజర్ షాప్ యజమానులకు ప్రశంసా పత్రాలను ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం ప్రధాన అతిథులుగా పాల్గొని ఉత్తీర్ణులైన యజమానులకు సర్టిఫికేట్లు అందజేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన బొమ్మకంటి రవీందర్ గుప్తా, సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, చేపూరి శ్రీకర్ గుప్తా, మెండే శ్రీనివాస్ యాదవ్, రామా బిక్షపతి, గంజి వేణు, బొమ్మకంటి అశోక్, పెండ్యాల సంతోష్ రెడ్డి, సాయి చరణ్, పెంజర్ల శ్రీశైలం తదితరులు సర్టిఫికేట్లు అందుకున్నారు.

## మంత్రి తుమ్మలకు సన్మానం



**సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**
జిల్లాలోని కె-కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన నేతన్న పొదుపు (థ్రిఫ్ట్ ఫండ్) నిధుల విడుదల కార్యక్రమంలో వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొప్పపూర్ ఏఎంసీ చైర్‌పర్సన్ సాబేరా బేగం గౌస్ మంత్రి తుమ్మలను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత గణేశ విగ్రహాల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. గొల్లపల్లి బస్టాండులో 108 విగ్రహాలు, ఎల్లారెడ్డిపేట బస్టాండులో మరో 108 విగ్రహాలు కలిపి మొత్తం 216 విగ్రహాలను స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మట్టి విగ్రహాల వినియోగం పర్యావరణ పరిరక్షణకు ఎంత ముఖ్యమో వివరించారు. ప్రజలు రసాయన పదార్థాలతో తయారైన విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట బాధ్యులు పయ్యావుల రామచంద్రం, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, పార్టీ దేవయ్య, ముత్యాల కృష్ణారెడ్డి, నంది కిషన్, రావుల ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 26, (ప్రజాజ్యోతి)**
వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితంగా మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ కుమార్ గోపు మాట్లాడుతూ "మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. రసాయనాలతో తయారయ్యే విగ్రహాలు జలవనరులకు, పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తాయి. అందుకే మట్టి గణపతుల వినియోగం అత్యంత అవసరం. ప్రజల్లో ఈ అవగాహన పెంచేందుకు మా సంస్థ తరఫున మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజంలో పర్యావరణ చైతన్యం పెంపొందించడం తమ సంస్థ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ,ప్రతినిధులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మట్టి గణపతుల పంపిణీ



**చొప్పదండి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి):**
జిల్లా కలెక్టర్ చొప్పదండి పురపాలక సంఘానికి సరఫరా చేసిన 300 మట్టి గణపతులను మున్సిపల్ కమిషనర్ నాగరాజు ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఇన్చార్జి రెవెన్యూ అధికారి రవీందర్, జూనియర్ సహాయకులు లలితా, రమాదేవి, బిల్ కలెక్టర్, వార్డు అధికారులు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాని, మెప్మా టి ఎం సి అనిత, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 15లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి

### రెండు షిఫ్ట్ లలో ఉత్పత్తి చేయాలి - త్వరలో ఆర్డర్ల బిల్లులు చెల్లిస్తాం

### రెండో చీర డిజైన్ పూర్తి కాలేదు



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 26 (ప్రజా జ్యోతి )**
చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15వ తేదీ లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యులు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తిలో వెనుకబడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు. దీంతో మిగతా ప్రక్రియ వేగంగా పూర్తి అవుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా చీరలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిరంతరం ప్రభుత్వ ఆర్డర్లు అందించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలోని యంత్రాలను ఆధునీకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. దీంతో మార్కెట్ తో పోటీ పడే అవకాశం ఉంటుందని, మరిన్ని ఆర్డర్లు వస్తాయని తెలిపారు వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆలోచన చేయాలని సూచించారు. వస్త్ర పరిశ్రమ ఆర్డర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, జీఎస్టీ తదితర సమస్యలను పరిశ్రమ బాధ్యులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ఆట సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కో సీజీఎం ఎన్ వీ రావు, ఏడీ రాఘవరావు, అధికారులు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ





**కోనరావుపేట: ఆగస్టు.26(ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలో మండల గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనుల ఆకాంక్షకు అందరినీ కలుపుకొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారని వారి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరూ సామాజికంగా రాజకీయంగా ఎదగాలనే ఆలోచనతో విగ్రహం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ హైదరాబాద్ నడి బొడ్డున వారి విగ్రహానికి భూమి పూజ చేశారని అన్నారుబడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారనీ అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నేడు ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని కొనియాడారుబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉందనీ తెలిపారుబీసీ రిజర్వేషన్లు అమలు అయితే బీసీలకు ఉద్యోగ విద్య రాజకీయ ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతహాగా బీసీ కాకుండా బీసీల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని అలాగే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళల ముందుకు కొనసాగిపోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి కోనరావుపేట మండల గౌడ సంఘం అధ్యక్షులు అబ్బసాని శంకర్ గౌడ్ మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ రవీందర్ గౌడ్ ఏ ఏం సి డైరెక్టర్లు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలి

### ఎస్సై నరేష్ రెడ్డి

**చొప్పదండి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణం, మండలంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు ,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ నరేష్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం సమన్వయ, శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ ద్వారా అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దని అన్నారు. సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాల గురించి వివరించారు. సమావేశంలో



ఎంపీడీవో వేణుగోపాలరావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, అగ్రిమాపక అధికారి పవన్, విద్యుత్ ఏఈ చంద్రయ్య, మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు కృష్ణ, సభ్యులు యెన్నం మునీందర్, చేపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# యూరియా కొరత పై ఖనిలో బిఆర్ ఎస్ ధర్నా

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



**గోదావరిఖని , ఆగస్టు 26(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో యూరియా కొరతపై టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ ఆందోళనకు దిగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో మంగళవారం రామగుండం పట్టణం అయోధ్య నగర్ లోని ప్రాథమిక సహకార సంఘం బ్రాంచి కార్యాలయం ముందు రోడ్డుపై ధర్నా నిర్వహించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ యూరియా కోసం రైతులు రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి పై ఒకరు నెట్టుకుంటూ డ్రామాలు అడుతున్నయని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ హాయంలో యూరియాకు ఎలాంటి కొరత లేదని,సకాలంలో యూరియా అందించి రైతులకు అండగా కేసీఆర్ నిలిచారని గుర్తు చేశారు.యూరియా కోసం రోజుల తరబడి ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నారని ఆక్షేపించారు.రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేస్తామని పొగడటం తప్ప రైతుల బాధలు పట్టించుకోకుండా యూరియా కొరత నివారించడం లేదన్నారు.గ్రామాలకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను, బిజెపి నాయకులను నిలదీస్తున్నారని,రైతుల వ్యతిరేకతను చవిచూస్తున్నారన్నారు.యుద్ధ ప్రతిపాదికన రైతులకు కావలసిన యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు.గ్రామాలకు వచ్చే కాంగ్రెస్,బిజెపి నేతలను,ప్రజా ప్రతినిధులను నిలదీయాలని చందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్,ఆముల నారాయణ,బొడ్డుపల్లి శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్,బండారి ప్రవీణ్,అర్షణపల్లి శ్రీనివాస్,కొల్లూరు సతీష్,గంగాధరి రాములు,ఎన్.మారుతి,నీరటి శ్రీనివాస్, మద్దికుంట శంకర్,ఈసంపల్లి తిరుపతి,శివరాత్రి గంగాధర్, కరివేద శ్రీనివాస్ రెడ్డి,మేకల కొమురయ్య,ఆర్షన పెల్లి రాజు నిమ్మరాజుల రవి,ఆసాది వేణుగోపాల్,మాచర్ల నరేష్,ఎండి నయీమ్ ,ఎండి ఖలీల్,ఆర్షనపెల్ల శ్రీకాంత్,బండి చంద్రయ్య,ఇరుగురాల శ్రావణ్,జస్వంత్ ,యాదండ్ల అర్జున్ పాల్గొన్నారు.

# మట్టి గణపతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**చొప్పదండి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి):**

మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గన్ను రాజు ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని మట్టి గణపతులను గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం మంచి పరిణామమని, రాబోవు కాలంలో నియోజకవర్గంలో అన్ని చోట్లా వినాయక చవితికి మట్టి విగ్రహాలను ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**- త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ - ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు**

**- హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ**




**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 26( ప్రజా జ్యోతి**

దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందని అన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు.చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించిన టిజిపి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఆగస్టు 26
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి పి ఎం శ్రీ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాల విద్యార్థినిలు ఇటీవలే ప్రకటించిన పదవ తరగతి మరియు ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ప్రభుత్వం హైదరాబాద్ ప్రజాభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపల్ దర్శనాల పద్మ సర్టిఫికెట్ అవార్డు, 5 లక్షల చెక్కును అందుకోవడం జరిగినది. అంతే కాకుండా ఈ కళాశాల లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లో స్టేట్ రెండవ ర్యాంక్ సాధించిన నందిని కి పదివేల రూపాయల క్యాష్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు ప్రిన్సిపాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి సావిత్రిబాయిపూలే చిత్రపటం ఉన్న టి జి పి ఏ మెమెంటో తో సత్కారం చేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా ఇంచార్జీ నగునూరి చందు, బోధన, బోధనేతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సోదరునికి ఘన నివాళి



చొప్పదండి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి) : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులు వారి నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నిజాంపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, పెద్ది రాజేందర్, మచ్చ రమేష్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, పెద్ది శ్రీనివాస్, గడమల్ల గంగారాం, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి రైతు మృతి



గంభీరావుపేట ఆగస్టు 26 (ప్రజా జ్యోతి ) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరాపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన రాయలింగు సతీష్ అనే రైతు వ్యవసాయ భూమిలో అనేకసార్లు బోర్లు వేసినప్పటికీ నీళ్లు పడకపోవడం వాళ్ళ అప్పుల పాలయ్యాడు అదేవిధంగా వరి కోసం మిషన్ ను లోన్ లో తీసుకొనన్నాడు లోన్ కిస్తీ కట్టలేక అప్పులు అధికమై జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగాడు ఓ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) ఆగస్టు -26: గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ, మన పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 32 స్కానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్, ఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కే రాజగోపాల్, డెమో వెంకటేశ్వర్లు, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దాం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లిలోని తెనుగువాడ ఎంపీపీఎస్ పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి) ఆగస్టు 26:- మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని తెనుగువాడ ఎంపీ.పీ.ఎస్. పాఠశాలను సందర్శించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తరగతి గదులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పాఠశాలలోని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఏ.ఈ.సతీష్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాల నియంత్రణలో భాగంగా తనిఖీలు



తంగళ్ళపల్లి ఆగస్టు 26:(ప్రజా జ్యోతి)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యం లో తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జ్వరాల నియంత్రణలో భాగంగా తనిఖీ నిర్వహించారు ,అనంతరం రికార్డులను పరిశీలించి, జ్వరాల నివారణలో డ్రై డే, ఇంటింటి సర్వే నిర్వహిస్తూ,యాంటీ జ్వరాలను తొలగిస్తూ, జ్వర పీడితులకు రక్త నమూనాలు సేకరిస్తూ చికిత్స అందించవలసిందిగా ప్రాథమిక కేంద్ర వైద్యాధికారికి సూచించారు, హాసుపత్రిలో మందుల నిలువలను పరిశీలించి ,సరిపడా మందులను నిల్వ ఉంచుకోవాల్సిందిగా ప్రాథమిక కేంద్ర వైద్య అధికారి డాక్టర్ అఫీజా కి సూచిస్తూ, ఆరోగ్య మహిళ పరీక్షలు పెంపొందించవలసిందిగా సలహాలు అందించారు.అలాగే డెంగ్యూ నివారణలో భాగంగా ఇందిరమ్మ కాలనీ లో ఉచిత వైద్య శిబిరం ను సందర్శించి డ్రై డే కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ టీం తో పర్యవేక్షించి, జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి ఆంటీ జ్వరాల తొలగింపు పకడ్బందీగా నిర్వహించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత, సోనిమణి ఏపీ డెమియాలజిస్ట్, రాపిడ్ యాక్షన్ టీం, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైస్తవుల సమస్య పరిష్కారానికి చర్యలు

### తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు -26: క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ , అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. క్రైస్తవుల సమస్యలను ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. చర్చి నిర్మాణ అనుమతులు, బరియల్ గ్రౌండ్స్, కుల ధ్రువీకరణ పత్రాలు, క్రిస్టియన్ భవన్ ఏర్పాటుకు వినతులు అందించారు. ఈ సందర్భంగా



తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లా డుతూ, క్రైస్తవుల సమస్యల పరిష్కా రానికి అవస రమైన చర్యలు చేపట్టా లని సంబ ంధిత అధికా రులను ఆదేశి ంచారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాటా ్లడుతూ, ప్రభుత్వ నిబం ధనల ప్రకారం క్రైస్తవులకు ఎదురయ్యే క్యాస్ట్ సర్టిఫికెట్లు జారీ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అంతకుముందు మదర్ థెరిసా జన్మదిన పురస్కరిం చుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పట్టణంలో డార్క్ ఏరియా(చీకటి ప్రదేశం) లేకుండా పటిష్ట చర్యలు
- పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి - 2 నెలల కాలంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి
- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలి - పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 26: పెద్దపల్లి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో 30 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు జిల్లా కేంద్రంలో త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు పై నల్ల నీరు వృధాగా వదిలే వారికి నీటి కనెక్షన్ తీసివేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణంలో డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్ఫార్మర్ ఉండకుండా చూడాలని, థర్డ్ వైర్ సమస్య విద్యుత్ శాఖ తో సమన్వయం చేసుకుంటూ నివారించాలని అన్నారు. ప్రతి రోజు 100% ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని, రెండు నెలల్లో పూర్తి స్థాయిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగంగా రోడ్డు పై చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువలలో, మెయిన్ రోడ్డు, బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు పట్టణంలో ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని, వినాయక మండపాల సమీపంలో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ.సతీష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకై ఐక్య పోరాటం అవసరం

### జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడు లాయక్ పాషా

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 26 (అరుణప్రభ న్యూస్) టీయూడబ్ల్యూజే హెచ్143, ఎలక్ట్రానిక్ మీడియా టెంజు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం గంభీరావుపేట మండలం నర్మాలలో ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమ కార్యక్రమాల అమలు, సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టు సమాజం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికీ హెల్త్ కార్డులు మంజూరు చేయకపోవడం విచారకరమని, వెంటనే జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అక్రిడిటేషన్ కార్డుల పొడిగింపు విధానాన్ని రద్దు చేసి కొత్త కమిటీలు ఏర్పాటు చేసి నూతన కార్డులు జారీ చేయాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలాలను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. యూనియన్‌ను మండల స్థాయిలో బలోపేతం చేయడం కోసం ప్రతి సభ్యుడు



కృషి చేయాలని లాయక్ పాషా పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సామల గట్టు, మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, పరశురాం, అనిల్ కుమార్, కోశాధికారులు అందె దేవేందర్, సయ్యద్ ఖలీమ్, కార్యదర్శులు షేక్ రియాజ్, బాలరాజు, మోహన్, సలావుద్దీన్, శేఖర్ రెడ్డి, పంజా సంపత్ కుమార్, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి వినాయకుల పంపిణీ




చొప్పదండి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి): చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు వినాయక చవితి పండుగ సందర్భంగా 150 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జోన్ చైర్మన్ చింతల రవి మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ ను వాడటం తగ్గించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను వాడకూడదని తెలిపారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు చొప్పదండి లయన్స్ క్లబ్ పర్యావరణ పరిరక్షణ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేయడం ద్వారా ప్రజలు ప్లాస్టిక్ నివారణ కై కృషి చేయడం జరుగుతుం దన్నారు. లయన్స్ క్లబ్ సెక్రటరీ సిరిపురం రాజు, కోశాధికారి పిట్టల వెంకటేష్, కాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ లు వల్లాల కృష్ణ హరి, పెద్ది లక్ష్మీకాంతం, రీజియన్ సెక్రటరీ మహేశుని మల్లేశం, సభ్యులు నలుమాచు సుధాకర్, పాత శ్రీనివాస్,మాదూరి శ్రీనివాస్,దూస రాము, కొల్లూరి ఆంజనేయులు,బొల్లం సాంబమూర్తి, బొల్లం జగదీష్ పాల్గొన్నారు.

# 48 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

- బయమ్మపల్లి గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం..
- కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం..
- ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ సర్కార్ తో మేలు జరుగుతుంది..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి): ఆగస్టు 26 ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో ?10 లక్షల రూపాయలతో మరియు బయమ్మపల్లి గ్రామంలో ?38 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం అలాగే పలు సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో మరియు బయమ్మపల్లి గ్రామంలో 38 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవనం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. గత పాలకులు పేద ప్రజలందరూ నష్టి విరిచి వారు మాత్రం లాభాల్లో ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల మధ్య వినాయక చవితి వేడుకలు

**డీజే సౌండ్స్‌కి అనుమతి లేదు - పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ**



జమ్మికుంట,ఆగస్టు26 ( ప్రజాజ్యోతి ): వినాయక చవితిని ప్రశాంత వాతావ రణంలో జరుపుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ అన్నారు. వినాయక చవితి, మిలాద్ - ఉన్ నబీ పండగలను పురస్కరించుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని అన్ని మతాల వారితో మంగళవారం శాంతి కమిటీ సమావేశంలో నిర్వహించారు..గణేష్ ఉత్సవాలు నిర్వహించే భక్తులు శాంతిభద్రతల దృష్ట్యా ఉత్సవ కమిటీ పూర్తి వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద వైరింగ్ ను లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్ ద్వారానే చేయించాలని వైరింగ్ లో ఎక్కడ జాయింట్స్ లేకుండా చూసుకోవాలని విద్యుత్ వైర్లను ఇనుప పైపులకు తగిలించకూడదని అన్నారు.. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వైర్లను నేలమీద పడివేరాదని వాటికి తగిన విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ వినాయకుల ప్రతిష్ట, నిమర్జనం సమయాలలో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా డిజె లు పెట్టవద్దని తెలిపారు. ఈ గణేష్ పండగ వాతావరణం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో పని చేయాలి**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు 26: బాధిత ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఏవిదంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ , బసంత్ నగర్ ఎస్.ఐ స్వామి పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

**డీజే సౌండ్స్‌కి అనుమతి లేదు - మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ**



ఇల్లందకుంట,ఆగస్టు26 ( ప్రజాజ్యోతి ): వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ అన్నారు. వినాయక చవితి, మిలాద్ - ఉన్ నబీ పండగలను పురస్కరించుకొని ఇల్లంద కుంట ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని అన్ని మతాల వారితో మంగళవారం శాంతి కమిటీ సమావేశంలో నిర్వహించారు..గణేష్ ఉత్సవాలు నిర్వహించే భక్తులు శాంతిభద్రతల దృష్ట్యా ఉత్సవ కమిటీ పూర్తి వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నవరాత్రుల సందర్భంగా గ్రామాలలో శాంతిభద్రతల పర్యవేక్షణకు గ్రామాలకు ప్రత్యేక పోలీస్ అధికారులను అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు, గణేష్ ఉత్సవాలు నిర్వహించే భక్తులు శాంతిభద్రతల దృష్ట్యా ఉత్సవ కమిటీ పూర్తి వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి విగ్రహం వద్ద ఒక్క ఇన్‌చార్జిని నియమించాలని సూచించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే విగ్రహాల వివరాలను పోలీసులకు తెలపాలన్నారు. ప్రధాన కూడళ్ల వద్ద రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**నిమజ్జనానికి డీజే అనుమతి లేదు :** వినాయక డీజే నిమార్జనం కు డీజే సౌండ్‌కు అనుమతి లేదని ఎంతటివారికైనా అనుమతులు ఇచ్చేది లేదని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ తేల్చి చెప్పారు. ప్రతి వినాయక మండపానికి సురక్షితమైన విద్యుత్ కనెక్షన్‌కు తప్పనిసరి అని పేర్కొన్నారు. రాత్రి 10 గంటల తర్వాత మండపాల వద్ద మైక్‌సెట్లను బంద్ చేయాలన్నారు. వినాయక మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అలాగే వచ్చేనెల 5 తేదీన ముస్లిం సోదరులు జరుపుకునే మిలాద్ ఉన్ నబీ పండుగను శాంతియుతంగా జరుపుకునే శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. అలాగే గ్రామ పెద్దలు గణేష్ ఉత్సవాలు కమిటీ సభ్యుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు గణేష్ ఉత్సవాలు కమిటీల సభ్యులు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు..

# బిజెపి పేరువింటేనే భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఇందిరా కుటుంబమే అసలు ఓటుదొంగలు -హామీలను ఏమార్చడానికే ఓట్ చోరీ తతంగం**

**-గృహ నిర్బంధంపై భగ్గుమన్న బిజెపి నేతలు**



పెద్దపల్లి జిల్లాప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఆగస్టు26: ఇందిరా కుటుంబమే ఈదేశంలో అసలు ఓటుదొంగలని, వారి నియంతపాలనలోనే పోలింగు బూతుల ఆక్రమణ, రిగ్గింగు జరిగాయని భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రైతు సమస్యలపట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించడానికి వెళుతున్న బిజెపి నాయకులను మంగళవారం పోలీసులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో గృహ నిర్బంధం చేశారు. ప్రభుత్వ నిభంధ చర్యలపై బిజెపి నేతలు భగ్గుమన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ మాజీ పార్లమెంటు కన్వీనర్ ఠాకూర్ రాంసింగ్ మాట్లాడుతూ, బిజెపి పేరువింటేనే కాంగ్రెస్ నాయకుల వెన్నులో వణుకుపుడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దెనెక్కేముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రోజుకో కొత్త నాటకాన్ని మొదలుపెడుతూ తెలంగాణా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. రైతులకు ఏకకాలంలో రూ.రెండులక్షల రుణమాఫీ, రైతుభరోసా ఎటుపోయాయని రాంసింగ్ ప్రశ్నించారు. రైతుల సంక్షేమమై ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజలకోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని తేల్చిచెప్పారు. ఓట్ చోరీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు దొంగ ఓట్లతోనే సాధ్యమైందా అని నిలదీశారు. పసలేని ఆరోపణలు చేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ నాయకులు చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఏమనుకుంటున్నారోనని చూసుకోకుండా నోటికివచ్చినట్లు మాట్లాడటం కాంగ్రెస్ నేతల అవివేకానికి నిదర్శనమని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రజాపోరాటాలు భాజాపాకు కొత్తకాదని, పోలీసుల నిర్బంధంతో తమను ఆపలేరని, భవిష్యత్తులో సైతం ప్రజలపక్షాన పోరాడడానికి కాషాయ సైనికులు సిద్ధంగా ఉన్నారని రాంసింగ్ స్పష్టం చేశారు. ఆయనతోపాటు బిజెపి నాయకులు కడారి అశోక్ రావు, జంగ చక్రధరరెడ్డి, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, ఎల్లంపల్లి శ్రీనివాసరావు, చిలివేరి ఓదెలు, మౌటం నర్సింగం, అక్కెపల్లి క్రాంతికుమార్, తూడి రవీందర్, ఎండి వహీం, కొమిరిశెట్టి రమేష్, సోడాబాబు, సతీష్, రేవెళ్లి సందీప్, బటేష్, తిరుపతి, లక్ష్మినారాయణ, పర్శ శంకర్, బంద కరుణాకర్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీకాంత్, పయ్యావుల శ్రీనివాస్, సదానందం, కొమ్ము తిరుపతి, జిట్టి రాజు, వెంకటకృష్ణ, హర్ష తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డులలో వ్యర్థ పదార్థాల ద్వారా ఆదాయం

**గ్రామాలలోని డంపింగ్ యార్డ్‌లను పంచాయతీ సిబ్బంది వినియోగించుకోవాలి**



ముత్తారం ఆగస్టు, 26 (ప్రజా జ్యోతి) చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, మరియు మండల పంచాయతీ అధికారి లు మండలంలోని అన్ని గ్రామాలలో డంపింగ్ యార్డ్ ల ద్వారా తడి చెత్త పొడి చెత్త మరియు ప్లాస్టిక్ బాటిల్స్ గ్రామాలలో పారిశుధ్య కార్మికులు సేకరించిన వ్యర్థపదార్థాలతో ఎన్నో విధాలుగా లాభదాయకం ఉంటాయని డంపింగ్ యార్డు నిర్వహించడం జరిగింది. అధికారులు తనిఖీ నిర్వహించిన సందర్భంల్లో డంపింగ్ యార్డులను తనిఖీ నిర్వహిస్తుంటారు. అధికారుల ఆదేశాలతో మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, పారిశుద్ద సిబ్బంది ద్వారా ఇంటింటా సేకరించిన ప్లాస్టిక్ వస్తువులు మరియు గాజు సీసాలు అమ్మకం ద్వారా 1055/- ఆదాయం సమకూర్చుకొన్నట్లు ఓడేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఓడేడు గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో సురేష్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ మరియు, కారోబార్ ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది ని అభినందించారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో పారిశుద్ద కార్మికులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ చేయాలని తెలిపారు..


## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**కొడిమ్యాల,ఆగస్టు 26,(ప్రజాజ్యోతి):**వినాయక చవితి పండుగ పురస్కరించుకుని మండల కేంద్రంలోని విజ్డమ్,విద్యాభారతి పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ 200 మట్టి వినాయక ప్రతిమలను గ్రామస్తులకు పంపిణీ చేయడం జరిగింది.ర్యాలీలో వినాయక వేషధారణ గ్రామస్తులను ఆకట్టుకుంది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలనే పూజించాలనే ఉద్దేశ్యంతో పంపిణీ చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం

**తహసిల్దార్ ఎంఈఓ**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 26:** నిరక్షరాస్యత నిర్మూలించి అందరి నీ అక్షరాస్యులుగా చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు మండల విద్యాధికారి సిరిమల మహేష్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ఎంఆర్సి భవన్ లో మంగళవారం రోజున ఉల్లాస్ కార్యక్రమం పై అద్దె రాజారాం పులి శ్రీనివాసరెడ్డి లు శిక్షణ ఉపాధ్యాయులకు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని యువకుడి ఆత్మహత్య

**తంగళ్ళపల్లి ఆగస్టు 26:** (ప్రజా జ్యోతి):భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపనతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన తంగళ్ళపల్లి మండలం పద్మా నగర్ గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ (35) అనే యువకుడికి భార్య పద్మ, కూతురు, కొడుకు ఉన్నారు. అయితే కుటుంబ తగాదాల కారణంగా భార్య పద్మ గత నాలుగు సంవత్సరాలుగా భర్తకు దూరంగా ఉంటుంది. తన భార్య కాపురానికి రావడం లేదని మానసిక వేదనతో ఉంటున్న కరుణాకర్ మనస్తాపానికి గురై మంగళవారం ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



## కార్యకర్తలకు కొండంత అండగా ఎంపీ ధర్మపురి అరవింద్

**కోరుట్ల ఆగస్ట్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి:**కోరుట్ల పట్టణంలో ఇటీవల మృతి చెందిన భారతీయ జనతా పార్టీ 173వ బూత్ ఉపాధ్యక్షులు సిరికొండ బాలరాజు కుటుంబానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి బూత్ కార్యకర్తల సహాయనిధి ఏడిఎఫ్ నుండి ఒక లక్ష రూపాయలు రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన 146 బూత్ ఉపాధ్యక్షులు పసునూరి మహేష్ ను 35000 ఈరోజు నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ స్థాయి బూత్ సభ్యుల సమ్మేళనంలో బీజేపీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ చేతులమీదుగా అందించారు ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్,సుధవేణి మహేష్, చిరుమల్ల ధనంజయ్, పోతుగంటి శ్రీనివాస్,కోశాధికారి నెమూరి విజయ్,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తదియా నోములు గొల్లపల్లిలో భక్తిశ్రద్ధలతో ఘన ఆచరణ

**గొల్లపల్లి, ఆగస్టు 26, ప్రజా జ్యోతి:** గొల్లపల్లి గ్రామంలో ఈరోజు మంగళవారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో తదియా నోములు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రతి ఇంటిలో స్త్రీలు ఉపవాసం పాటించి, గౌరీమాతను పసుపుతో రూపుదిద్దుకొని పూజలు చేశారు. పట్టణంలోని యువత, మహిళా సంఘాలు కలిసి వ్రతాన్ని సమూహ పద్ధతిలో నిర్వహించగా, వ్రతకథను శ్రద్ధగా విని అన్నప్రసాదాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ ఏకత, గ్రామ సమైక్యత, ఆధ్యాత్మిక వాతావరణం ప్రతిఫలించాయి. వినాయక చవితి పండుగకు ముందు రోజు జరిగిన ఈ వ్రతం ద్వారా గృహాల్లో పవిత్రత నింపబడింది.భారతీయ సనాతన సంప్రదాయాల్లో వ్రతాలు, నోములు ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. ప్రతి వ్రతానికి ఒక తత్త్వం, ఒక ఆధ్యాత్మికత, ఒక సామాజిక అవసరం దాగి ఉంటుంది. ఆ సంప్రదాయాల్లో అత్యంత ప్రాచీనమైనది, విశిష్టమైనది “తదియా నోములు”. శుక్లపక్షంలో మూడవ రోజు జరిగే ఈ వ్రతంలో స్త్రీలు కుటుంబ శ్రేయస్సు, భర్త దీర్ఘాయుష్షు, గృహసౌఖ్యం కోరుకుంటారు. శాస్త్రాల ప్రకారం ఈ రోజు గౌరీదేవిని పూజించడం ద్వారా స్త్రీలు సౌభాగ్యం, సంపద, ఆరోగ్యం పొందుతారని నమ్మకం.ఈ వ్రతంలో భాగంగా ఉదయాన్నే స్త్రీలు స్నానం చేసి పవిత్ర వస్త్రాలు ధరించి, గృహాలను శుభ్రం చేసి వ్రతమండపాలను అలంకరించారు. పసుపుతో గౌరీమాత రూపాన్ని తయారు చేసి పూజలు చేశారు. ఉపవాసం పాటించి మధ్యాహ్నం దీపారాధన చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం వ్రతకథను వినిపించుకున్నారు. పెద్దలు, చిన్నలు, పొరుగువారు, స్నేహితులు కలిసి పాల్గొనడం వలన గ్రామ సమైక్యత మరింత బలపడింది.ఆచారపరంగా మాత్రమే కాకుండా శాస్త్రీయంగా కూడా ఈ వ్రతానికి ప్రాధాన్యం ఉందని పెద్దలు పేర్కొన్నారు. ఉపవాసం శరీరానికి విశ్రాంతిని ఇవ్వగా, దీపారాధనలో వాడే పసుపు, కర్పూరం, నెయ్యి గృహ వాతావరణాన్ని శుభ్రపరుస్తాయి. వ్రతంలో వాడే ఆకులు, పువ్వులు, బెల్లం, పప్పులు వంటి పదార్థాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. సమూహంగా కథ వినడం, ఒకరితో ఒకరు మమకారం పెంపొందించుకోవడం మానసిక శాంతిని కలిగిస్తుంది.ప్రత్యేకంగా గొల్లపల్లి గ్రామస్తులు ఈసారి వ్రతాన్ని సమూహపద్ధతిలో జరిపిన తీరు అందరినీ ఆకట్టుకుంది. పల్లెటూరి స్త్రీలు ఉదయం నుంచే వ్రత ఏర్పాట్లలో నిమగ్నమై, పువ్వులతో అలంకరించిన వ్రతమండపాలను కట్టెల దీపాలతో ప్రకాశింపజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, “ఈ వ్రతాలు కేవలం స్త్రీల సౌభాగ్యం కోసం మాత్రమే కాకుండా కుటుంబ ఏకతా, సమాజ శ్రేయస్సు కోసం కూడా ఉన్నాయి. యువత ఈ వ్రతాల వెనుక ఉన్న తత్త్వాన్ని అర్థం చేసుకోవాలి” అని తెలిపారు.వ్రతం అనంతరం అన్నప్రసాదం, సామూహిక భోజనం నిర్వహించగా, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరిపారు. ఈ సందర్భంలో పాల్గొన్న మహిళలు, “మా కుటుంబ శ్రేయస్సు కోసం మాత్రమే కాకుండా, సమాజం మొత్తం శాంతి, ఆనందాలతో నిండిపోవాలని గౌరీమాతను ప్రార్థించాం” అని అన్నారు.తదియా నోములు స్త్రీల సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు మాత్రమే కాకుండా, సమాజానికి సన్మార్గాన్ని చూపే ఆధ్యాత్మిక దీప్తి అని ఈ సందర్భంగా అందరూ గుర్తుచేసుకున్నారు. గొల్లపల్లి ప్రజల భక్తిశ్రద్ధ, ఏకతా భావం ఈ రోజు వ్రతం ద్వారా ప్రతిఫలించిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# వీధి కుక్కలను నివారించడానికి చర్యలు తీసుకోండి

**-ఎం.ఐ.ఎం కోరుట్ల పట్టణ అధ్యక్షుడు రఫీ,**

**-వినతి పత్రాలేనా... చర్యలు వుంటాయా**






**కోరుట్ల ఆగస్ట్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని అన్ని వార్డులలో వీధి కుక్కలు చాలా ఎక్కువగా ఉన్నాయి దానివలన పట్టణ ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుచున్నాయిని రాత్రి సమయం, చీకటి వేళల్లో ఇంట్లో నుండి బయట వెళ్లాలంటే నే భయమేస్తుందని ఇట్టి వీధి కుక్కలు ప్రజలపై ఏకంగా దాడికి పాల్పడుతూ ప్రజలకు భయ భ్రాంతులకు గురైతున్నారని కోరుట్ల పట్టణంలో డాగ్ బైట్ కేసెస్ లు పెరుగుతున్నాయని అలాగే ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూల్ కి సంబంధించిన దాదాపు వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు వీధి కుక్కల కాటుకు గురవుతున్నారు విద్యార్థులు ఇంటి నుండి బయట వెళ్లడానికి చాలా భయపడుతున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు వార్డులలో వీధి కుక్కలను నివారించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రెండు కార్లు ఎదురెదురు గా ఢీ

**-ఇద్దరికీ గాయాలు- తప్పిన పెను ప్రమాదం**

**మల్యాల, ఆగస్టు 26, ప్రజా జ్యోతి:** రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికీ గాయాలైన ఘటన మంగళవారం ఉదయం కొండగట్టు ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. పోలీస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల పట్టణానికి చెందిన ఆదువాల లక్ష్మణ్ అతని డ్రైవర్ ఎర్రోజుల ఉదయ్ కుమార్ జగిత్యాల నుండి హైదరాబాద్ కి పని నిమిత్తము వెళ తుండగా కొండగట్టు దగ్గరికి చేరుకునేసరికి ఎదురుగా వస్తున్న ఒక కారు ఢీకొంది. కొండగట్టుకు చెందిన రంగు నరసింహులు



అతివేగంగా అజాగ్రత్తగా కారును నడుపుతూ వచ్చి ఢీకొట్టగా లక్ష్మణ్ అతని డ్రైవర్ ఉదయ్ కుమార్ కి గాయాలు అయ్యి పెను ప్రమాదం తప్పింది. స్థానికులు స్పందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచ్చి ప్రథమ చికిత్స అందించారు. అదువాల లక్ష్మణ్ బామ్మర్ది అయినా మిట్టపల్లి సాయి ప్రసాద్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వెంటనే ఎరువులు అందించాలి

**-ఆరు గ్యారెంటీలు అమలులో అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం**

**-ఎప్పటికైనా తెలంగాణ కు కేసీఆర్ యే శ్రీరామ రక్షా**

**-జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**




**జగిత్యాల, ఆగష్టు 26, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలో యూరియా కొరత పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్ చౌరస్తా లో ధర్నా చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు రైతుల పట్ల ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నాయని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆరోపించారు. తెలంగాణ లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కోతల ప్రభుత్వం తప్ప, చేతల ప్రభుత్వం కాదన్నారు. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చెయ్యడం విడ్డురంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు తెలుసుకుంటూ పాదయాత్ర చేయ్యాలన్నారు. ఆరు గ్యారంటీ ల ఊసే లేదని, 420 హామీలతో తెలంగాణ ప్రజల్ని నిండా ముంచిందన్నారు. పాదయాత్ర లో తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భృతి, పెంచిన పెన్షన్ ఏ ఒక్కటి హామీ అమలు కాలేదన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. నువ్వు కొట్టు, నేను ఏడుస్తా అన్నట్లుగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలా వైఖరి ఉండడం బాధకారం అని అన్నారు.




తెలంగాణ మళ్ళీ పునర్వైభవం కావాలంటే బీఆర్ఎస్ అధికారం లోకి రావాలని, ఏనాటికైనా తెలంగాణ కు కేసీఆర్ యే శ్రీ రామ రక్షా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ రాయికల్ సారంగాపూర్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు బర్కం మల్లేష్ తెలు రాజు పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళం మల్లేశం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు మాజీ జడ్పీటీసీ లు మహేష్ కొలుముల రమణ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్ రావు,ఎల్లా రాజన్న గంగాధర్ అంజన్న వెంకటేష్ మాజీ ఏయంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్ ఉప సర్పంచ్ పద్మ తిరుపతి నాయకులుశీలం ప్రవీణ్ కమలాకర్ రావు వెంకటేశ్వర్ రావు గంగారెడ్డి మల్లేష్ హరీష్ అనురాధ నక్క గంగాధర్ గాజుల శ్రీనివాస్ వోల్లల గంగాధర్ నిరంజన్ అది రెడ్డి శ్రీపాల్ మోహన్ పుదరి శ్రీనివాస్ భాస్కర్ నాయక్ బాలే చందు ప్రతాప్ ప్రణయ్ భగవాన్ భారత్ బోగు సత్తయ్య యోహన్ సాయి వెంకట్ ముత్యం చాంద్ కిషన్ రవి ఫహద్ వహీద్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ కమిటీపై వివాదం

**జగిత్యాల, ఆగస్ట్26,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కమిటీకి వ్యతిరేకంగా నిబంధనలకు విరుద్ధంగా మరో వర్గాన్ని రాష్ట్ర నాయకత్వం ప్రకటించిందని జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి కరుణాకర్, కార్యదర్శి తరాల అతిక్ ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తరాల అతిక్ మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో సీనియర్ ఉపాధ్యక్షులు, స్టేట్ లెవెల్కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ పి. రాంచందర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య నివేదిక సమర్పించారని తెలిపారు. అనంతరం ఏడు కీలకతీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు వివరించారు. వాటిలో కోఆర్డినేషన్ కమిటీకిపూర్తిఅధికారాలఅప్పగింత, జిల్లా స్థాయి కార్యక్రమాలు కమిటీ అనుమతితోనే నిర్వహించాలి అనే నిర్ణయాలు ముఖ్యమని చెప్పారు. అలాగే సంఘానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని తీర్మానం ఆమోదించారని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య వ్యవహారశైలిని తప్పుబడుతూ, ఆయనపై కోఆర్డినేషన్ కమిటీ వివరణ కోరాలని నిర్ణయం తీసుకున్నట్లు కూడా తరాల అతిక్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఇప్పటికే ఎన్నికైన కమిటీ ఉన్నా కూడా మరో వర్గాన్ని జిల్లా కమిటీ పేరుతో ప్రకటించడం సంఘాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగమని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆ వర్గానికి సభ్యత్వం గానీ కమిటీ చెల్లుబాటు గానీ లేవని స్పష్టం చేశారు. సంఘ ఆమోదం లేకుండానే సభ్యత్వం చేసి కమిటీని ప్రకటించడం బైలాకు విరుద్ధమని తరాల అతిక్ అన్నారు. ఇక మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఒకసారి కమిటీని ప్రకటించిన తర్వాత నెల రోజులు గడవక ముందే అధ్యక్షుడిని మార్చి, కొత్త వారిని చేర్చి వారికి అధ్యక్ష పదవిని కట్టబెట్టడం ఎక్కడి సిద్ధాంతం? ఇది ఏ రకమైన సంఘ నిర్మాణం?" అని ప్రశ్నించారు. సంఘ నిర్మాణానికి విరుద్ధంగా పాల్పడే వారిపై సంఘం కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడు, ఆయన వర్గంపై కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేస్తూ, త్వరలోనే పూర్తి స్థాయి అధికారిక ప్రకటనతో వారినిసంఘం నుంచి దూరం చేయనున్నట్లు తరాల అతిక్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మట్టి గణపతులే శ్రేయస్కరం**

**-పీఎం శ్రీ యూత్ ఏకో క్లబ్**



**మల్యాల ,ఆగస్టు 26, ప్రజా జ్యోతి:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను వాడాలని నూకపల్లి మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు పిఎమ్ శ్రీ యూత్ ఏకో క్లబ్ వారు ప్రతిమల తయారీ చేపించి అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆదిత్య, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ తోపాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘరానా మోసం చేసి పారిపోయిన నిందితుల పట్టివేత

**కోరుట్ల,ఆగస్ట్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణానికి చెందిన 50 మంది వ్యక్తుల నుండి ఒక కోటి పది లక్షల 40000 రూపాయలను మోసపూరితంగా కాజేసి పరారీలో ఉన్న భర్యా,భర్తలను పట్టుకున్నట్టు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు. వివరాలకు వెళ్తే కోరుట్ల పట్టణం కాల్వ గడ్డ ప్రాంతానికి చెందిన భర్యా,భర్తలు రహిమతి బేగం, వాజిద్ లు బట్టల వ్యాపారం చేస్తానని నమ్మించి అప్పుగా తీసుకున్న డబ్బులతో, కొడుకును చదువు నిమిత్తం లండన్ పంపించి. వీళ్ళిద్దరూ పరారీ అయ్యారు 2023 సంవత్సరం కేసు నమోదు కాగా అప్పటినుండి భర్యా,భర్తలు హైదరాబాద్ లోనే ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న ఇద్దరు నిందితులను ఆదివారం రోజున హైదరాబాద్ లో అరెస్టు చేసి కోరుట్ల పోలీస్ స్టేషన్ నిందితులను తీసుకోని వచ్చి రిమాండ్ తరలించాలని ఎస్సై చిరంజీవి తెలిపారు.

## 3 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు

**ఎల్ఓసి ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల ఆగస్ట్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణ 13వ వార్డుకు చెందిన గోడికే హర్ష అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన వారు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో సంప్రదించి 3 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించడం జరిగింది. అందుకు సంబంధించిన ఎల్ఓసి మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బాధితుడి తండ్రి గోడికే రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు 13వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.9037/CMRF-LOC/2025, Dated:25-08-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:23-08-2025
2. LOC Lr.No. 7648/CMRF-LOC/2025, Dated: 19-07-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of GODIKE HARSHA VARDHAN, S/O RAJU, H.NO.1-1-216, HAJI PURA, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**3,00,000/-** (**Rupees Three Lakh Only**) to undergo medical. in addition to the previous LOC. Dated 19-07-2025.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
GODIKE HARSHA VARDHAN,
S/O RAJU,
H.NO.1-1-216, HAJI PURA, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

## ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 26:**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో మంగళవారం రోజు ఈనాడు ఈటీవి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపాటవా పోటీలలో మొదటి సంవత్సరం ఇంటర్ రెండవ సంవత్సరం ఇంటర్ లలో 80 మంది విద్యార్థిని విద్యార్థులు “భారతదేశం ను అభివృద్ధి చేయటంలో నా పాత్ర” అనే అంశంలో పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీలో పెద్ద పెల్లి జిల్లా కేంద్రానికి చెందిన సిఇసి రెండవ సంవత్సరం విద్యార్థిని వెన్నంపల్లి లక్ష్మీ ప్రియకు మొదటి ప్రతిభాపాటవా ర్యాంకు, రెండవ ర్యాంకు ఎంపీసీ సెకండ్ ఇయర్ వందనకు, మూడవ ప్రతిభ పాటవా ర్యాంకు బైపిసి ఫస్టియర్ వైష్ణవి కి రావడం జరిగింది.వీరు ముగ్గురిని గాయత్రి కళాశాల కరెస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ అధ్యాపక బృందం అభినందించారు.

# రోడ్డెక్కిన రైతన్న

**యూరియా కోసం రైతుల ధర్నా**

**మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**

**పరిపాలన చేతగాకనే రాష్ట్రంలో యూరియా కొరత**

**జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు**





**తంగళ్ళపల్లి ఆగస్టు 26 :(ప్రజా జ్యోతి):**రోజులు గడుస్తున్న రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. సరిపడినంత స్టాక్ రాకా రైతులు రోజు ఏదో ఒక చోట నిరసన చేస్తున్న ఘటనలు చూస్తూ ఉన్నాం. మంగళవారం తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో నీ సిరిసిల్ల సిద్దిపేట ప్రాధాన రహదారిపై ధర్నా నిర్వహించారు యూరియా కోసం రైతులు రోడ్డెక్కిన ఘటన చోటు చేసుకుంది. రైతులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. రైతులతో కలిసి బి ఆర్ ఎస్ నాయకులు కూడా నిరసన చేస్తూ సరిపడా యూరియా అందుబాటులో ఉంచి రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్ల మధు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, రైతులను గోస పెట్టి ఏ ప్రభుత్వమైనా కూలిపోవడం ఖాయం అన్నారు, 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో రైతులు ఇబ్బందులు పడలేదన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే రైతులకు కష్టాలు మొదలైనాయి అన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. సకాలంలో యూరియా తెప్పించి రైతులను ఆదుకోలేని నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు, పరిపాలన చేయడం చేతకాకపోతే సీఎం పదవి నుండి దిగిపోవాలని అన్నారు, ఇప్పటికైనా రైతులకు యూరియాను సరఫరా చేయాలి లేదంటే బి ఆర్ ఎస్ పార్టీ తరుపున తీవ్ర ఆందోళనలు చేపడతాం అన్నారు.

## మణి జ్యోతి క్లినిక్ లో సన్ రై ఆసుపత్రి బృందం ఉచిత వైద్య శిబిరం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 26:**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల మనీ జ్యోతి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ యు కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ సన్ రైఆస్పత్రి వారు మంగళవారం రోజున నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది మండల కేంద్రానికి చుట్టుప్రక్కల గ్రామాలలో గల సుమారు 200 మంది రోగులకు బిపి షుగర్ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు మంథనిలో గల లైన్స్ క్లబ్ వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు డాక్టర్ యు కుమార్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి వైస్ ఎంపీపీ జూకంటి శిరీష వ్యవ సాయ



మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ ఎంపీటీసీలు పొట్యాల మొండయ్య బంగారు రమేష్ మాజీ సర్పంచులు మాదాసి సతీష్ శ్రీపతి మొగిలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**జమ్మికుంట,ఆగస్టు26 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం మట్టి విగ్రహాలను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకొనే ఆహారం తో మనిషిలోకి విష రసాయానాలు చేరుతున్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహలు నీటిలో కరగడానికి సంవత్సరాలు పడుతుందని అన్నారు. మట్టి తో తయారు చేసే విగ్రహాలు నీటిలో త్వరగా కరుగుతాయన్నారు. మట్టి గణపతులను వినియోగించే విధంగా ప్రజలు, ఆర్పీలు




అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, ఈ ఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, ఆర్పి లతో పరిశుద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం-.పర్యావరణాన్ని రక్షిద్దాం

**విఘ్నేశ్వర నవరాత్రులలో అందరూ మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం..**

**విఘ్నేశ్వరుని కృప మన అందరిపై ఉండాలి...**

**పెద్దపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ సంతోషం...**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 26:**
పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద పెద్దపల్లి మునిపాలిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర నవరాత్రుల సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..విఘ్నేశ్వర నవరాత్రులలో మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో జరుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ వివరించారు. పెద్దపల్లి పట్టణంలోని కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలి కోరారు. అభివృద్ధి విషయంలో రాజి పడేది లేదని తెలిపారు. గణపతి నవరాత్రుల విషయంలో ఎలాంటి అవాంఛ సంఘటనలు ఎలాంటి అల్లర్లు లేకుండా శాంతి యుతంగా అందరూ నవరాత్రులు జరుపుకోవాలని ప్రజలను కోరారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు జెండా చౌరస్తా నుండి చిరు వ్యాపారులను కలుస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ సుభాష్ చౌరస్తా వరకు కలియ తిరిగారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మున్సిపల్ ఎ.ఈ, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ఆర్. పి లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న సీఎం

**ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్**

**పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), ఆగస్టు 26:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తో పెండింగ్లో పెట్టుకొని మరో ఎన్నికలకు సిద్ధమవుతున్నారని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ అధికారం వచ్చినాక విద్యార్థులు గుర్తురారని ఆరోపించారు. ప్రభుత్వము ఇకనైనా విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని మరియు రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు. హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడదామని తెలిపి స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అని అదే విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు విద్యార్థి జీవితాలతో చెలగాటమాడితే బాగుండదని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని తెలిపారు విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ మీ రాజకీయ నాయకులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, విగ్నేష్, అభి, దేవా, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు, లారీ ఢీ

**ప్రయాణికులకు తీవ్ర గాయాలు**





**తంగళ్ళపల్లి ఆగస్టు 26: (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామ శివారులో సిద్దిపేట నుండి సిరిసిల్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సు సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న లారీలు అతివేగంగా వచ్చి ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానికులు అంబులెన్స్ లో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలను స్థానికుల నుంచి ఆరా తీశారు.

# యూరియా కోసం రైతుల పడిగాపులు



**ఇల్లందకుంట,ఆగస్టు26 ( ప్రజాజ్యోతి ):** రైతులకు యురియా కష్టాలు తప్పడం లేదు. తెల్లారింది మొదలు యూరియా కోసం పరుగులు పెడుతున్నారు. పనులన్నీ వదులుకొని కుటుంబ సమేతంగా వచ్చి గంటల తరబడి క్యూ లైన్లో నిలుచున్నా యూరియా దొరకకపోవడం కష్టంగా మారింది.ఇల్లందకుంట మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం పొద్దున్నే లేచి కడుపు మాడ్చుకొని వచ్చి పరుగులు పెడుతూ బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. దింతో చేసేది ఎం లేక సహకార సంఘం పక్కన ఉన్న గ్రామ పంచాయితీ వాటర్ ట్యాంక్ వద్ద రైతులు మొఖం కడుకొని క్యూ లైన్ లో నిలబెడుతూ తిండి తిప్పలు మానుకొని ఇబ్బంది పడుతున్నారు. వానకాలం సీజన్ లో రైతులకు సరిపడా యూరియా పంటలకు అనుగుణంగా అందించడం లేదని ప్రభుత్వం పై రైతులు మండిపడ్డారు.. ఈ సంవత్సరం సరైన వర్షపాతాలు లేక పంటల దిగుబడి కూడా సరిగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇప్పటికి కాలేదని కొంతమంది రైతులకు రైతుబంధు నిధులు కూడా బ్యాంకులో జమ కాలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.

# జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్



**జగిత్యాల టౌన్,ఆగస్టు 26, (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ మంగళవారం రోజున సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైల్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.ఎస్ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 యస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5 యస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సైల ద్వారా చర్యలు తీసుకోవాలని రూరల్ సి .ఐ సుధాకర్ కి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్సైలు సధాకర్, సుధీర్ రావు,గీత,రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 26:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బైరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు ఈయన కుటుంబంతో పాటు పెద్ద రాక్ పల్లి ఇప్పలపల్లె తదితర గ్రామాల్లో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మంగళవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఆర్థిక సహాయం అందజేశారు ఈయన వెంట మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య యూత్ మండల అధ్యక్షుడు యూత్ మండల అధ్యక్షుడు సొన్నాయిటి టె కం శివరామకృష్ణవ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు ఎంపీటీసీలు పొట్యాల మొండయ్య బంగారు రమేష్ మాజీ సర్పంచులు మాదాసి సతీష్ ఒరుగంటి కొమురయ్య ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి యూరియా కొరత లేదు

**సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 26:** రైతులకు యూరియా కొరత లేదని వారికి సహకార సంఘం అండగా ఉంటుందని సింగల్ వండర్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి రైతులకు సూచించారు తమ కార్యాలయంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు జిల్లా కలెక్టర్ మండల వ్యవసాయ అధికారి నాగార్జున సహాయ సహకారాలతో రైతులకు మేం అండగా ఉంటున్నట్లు ఆయన పేర్కొన్నారు రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడవద్దని సూచించారు.